
బాలల

ఆగస్టు 2017

# చంద్రప్రభ

మాసపత్రిక

రూ. 20/-



శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి

అద్భుత సీరియల్ **స్వర్ణసింహాసనం**

# మంచి పెన్ను

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్



సాయంకాలం రామాపురం ప్రభుత్వ పాఠశాల విడిచి పెట్టారు.

బయటకొచ్చిన రాముతో "ఏంటి అంత హడావుడిగా వెళుతున్నావు? ఎక్కడికి?" అడిగాడు ఫణి.

"నిన్న సాయంత్రం నేను కొత్త పెన్ను కొన్నానని తెలుసుకదా! అది మార్పించుకోడానికి వెళుతున్నాను. మన తరగతిలో డివే రాఘవ, శ్రీను, అది చూడ్డానికి బాగాలేదన్నారు. అందుకని"

"నీ పెన్ను నేను ఇంటర్వెల్‌లో వాడి చూశాగా, చాలా బాగా రాస్తోంది. మంచి పెన్ను అంటే మంచిగా రాయాలి. అంతేకాని దాని అందంతో పనేంటి?అంతేకాదు ఆ రాత కూడా నీ మీదే ఆధారపడి ఉంటుంది. నువ్వు కుదురుగా, గుండ్రంగా రాయగలగాలి. నీ పెన్ను ఆ విషయంలో చక్కగా ఉంది."

"సరే అయితే, ఈ పెన్ను నేను మార్చను"

వాళ్ళిద్దరూ ఆరో తరగత చదువుతున్నారు.

కొంత కాలం అయిన తర్వాత-

రాము "ఫణీ నువ్వన్నట్టే ఈ పెన్ను ఇప్పుడు నాకు అచ్చొచ్చిన పెన్ను. దీంతో చక్కగా రాసి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్నాను. కొన్ని వస్తువులను కొనాలంటే అందం కాదు, పనితనమని తెలుసుకున్నాను. మన్నిక కూడా ముఖ్యమే. నువ్వు నా ఆలోచనను మార్చావు, థాంక్స్" అన్నాడు.